క్లుప్తంగా

ప్రశాంతంగా ప్రవేశ పరీక్ష



అమరాపురంలో పరీక్ష రాయడానికి వచ్చిన విద్యార్థులు

అమరాపురం: మండల పరిధిలోని హలుకూరు గ్రామ సమీపంలో ఉన్న ఏపీ మోడల్ పాఠశాలలో ఆదివారం నిర్వహించిన ప్రవేశ పరీక్ష ప్రశాంతంగా జరిగింది. 6వ తరగతి ఏపీ మోడల్ పాఠశాలలో ప్రవేశానికి ఆదివారం పరీక్ష నిర్వహించారు. వివిధ పాఠశాలల నుంచి 174 మంది విద్యార్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోగా 155 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారని ప్రిన్సిపాల్ ఓబుళపతి తెలిపారు. 19 మంది పరీక్షకు గైర్హాజరైనట్లు పేర్కొన్నారు.

యువకుడికి గాయాలు

పెనుకొండ: పట్టణ సమీపంలోని 44వ జాతీయ రహదారిపై ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో నాగేంద్ర అనే యువకుడు తీవ్రంగా గాయపడ్డాడు. బాధితుడు సోమందేపల్లి వైపు నుంచి ద్విచక్ర వాహనంలో అనంతపురం వైపు వెళుతుండగా ప్రమాదవశాత్తూ వాహనం అదుపు తప్పింది. రోడ్డుపై వెళ్తున్న వారు ఈ విషయాన్ని పోలీసులకు చేరవేయడంతో ఎస్ఐ.రాజేష్ బాధితుడిని స్థానిక ప్రభుత్వాస్పత్రికి తరలించేందుకు చర్యలు తీసుకున్నారు. గాయపడింది అనంతపురానికి చెందిన యువకుడిగా పోలీసుల విచారణలో తేలింది.

మూర్ఛ వ్యాధి చికిత్స శిబిరం

హిందూపురం: పట్టణంలోని ఆర్‌పీజీటీ రోడ్డులో ఉన్న అల్‌హిలాల్ పాఠశాలలో ఆదివారం ఉదయం జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మూర్ఛ వ్యాధి చికిత్స శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఈటీ రామ్మూర్తి 142 మంది మూర్ఛ రోగులకు చికిత్స అందించారు. ఉచిత వైద్యంతో పాటు రెండు నెలలకు సరిపడా మందులను పంపిణీ చేశారు.

25న మంత్రి ఉషశ్రీచరణ్ నామినేషన్

పెనుకొండ: మంత్రి, వైఎస్సార్‌సీపీ అభ్యర్థి ఉషశ్రీచరణ్ ఈ నెల 25న పెనుకొండ సబ్‌కలెక్టర్ కార్యాలయంలో నామినేషన్ వేస్తున్నట్లు మంత్రి కార్యాలయ వర్గాలు తెలిపాయి. ఉదయం 9 గంటలకు మంత్రి నామినేషన్ ప్రక్రియ ప్రారంభమవుతుందన్నారు. కార్యక్రమానికి వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు.

బ్రహ్మోత్సవాలు ప్రారంభం



అలంకరణలో కొల్హాపురి మహాలక్ష్మీదేవి

రొళ్ల: రత్నగిరి కొల్హాపురి మహాలక్ష్మీదేవి బ్రహ్మోత్సవాలు ఆదివారం వైభవంగా ప్రారంభమయ్యాయి. సాయంత్రం అమ్మవారి మూల విగ్రహంతో పాటు ఉత్సవ విగ్రహానికి అంకురార్పణ, కుంకుమార్చన, అభిషేక పూజలు చేశారు. అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని ఆలయ ప్రాంగణం చుట్టూ మేళతాళాలతో ఊరేగించారు. తర్వాత పాలబావిలో ఉత్సవ విగ్రహాన్ని శుద్ధి చేసి అలంకరించి పూజలు చేశారు. ఉత్సవాల్లో భాగంగా సోమవారం మధ్యాహ్నం బ్రహ్మరథోత్సవం నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

ఇద్దరికి గాయాలు

గోరంట్ల: మండల పరిధిలోని గుమ్మయ్యగారిపల్లి సమీపంలో హిందూపురం – గోరంట్ల ప్రధాన రహదారిపై ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. కొమ్మలతండాకు చెందిన బాలాజీనాయక్, అతని సోదరుడు హరినాయక్ గోరంట్ల నుంచి స్వగ్రామానికి వెళ్తుండగా గుమ్మయ్యగారిపల్లి సమీపంలో అటుగా వచ్చిన గుర్తు తెలియని వాహనం ఢీ కొంది. గాయపడిన ఇద్దరిని గోరంట్ల తరలించారు. బాలాజీ పరిస్థితి విషమంగా ఉండటంతో హిందూపురం తరలించారు.

సీతారాముల కల్యాణం



సీతారాముల కల్యాణం జరిపిస్తున్న దృశ్యం

పెనుకొండ: పట్టణంలోని ఎగువగడ్డ వెలసిన కోట ఆంజనేయస్వామి ఆలయంలో ఆదివారం రాత్రి సీతారాముల కల్యాణోత్సవం వైభవంగా జరిగింది. భక్తులు పెద్ద ఎత్తున కల్యాణానికి హాజరయ్యారు. సంప్రదాయ బద్ధంగా నిర్వహించిన కల్యాణ తంతు చూసి తరించారు.

గడ్డివామికి నిప్పు

సోమందేపల్లి: మండల కేంద్రంలోని పాత ఊరులో చలపతి అనే రైతుకు చెందిన గడ్డివాముకు దుండగులు నిప్పు పెట్టడంతో ఆదివారం అగ్నికి ఆహుతైంది. పెనుకొండ ఫైర్ స్టేషన్ సిబ్బంది అక్కడికి చేరుకొని మంటలు ఆర్పారు. కాగా రూ.40 వేలు నష్టం వాటిల్లిందని బాధితుడు వాపోయాడు.

నవరత్నాలతో పేదల జీవితాల్లో కాంతులు

- మంచి చేస్తున్న ప్రభుత్వాన్ని ఆదరించండి
- మంత్రి ఉషశ్రీచరణ్



రొద్దంలో పర్యటిస్తున్న మంత్రి ఉషశ్రీచరణ్



బీఫారం అందుకుంటున్న మంత్రి ఉషశ్రీచరణ్

రొద్దం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నేతృత్వంలోని వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అన్ని వర్గాలకు మేలు చేసింది. ప్రజలందరూ మరోసారి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని ఆదరించాలని మంత్రి, వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఉషశ్రీచరణ్ అన్నారు. చంద్రబాబు, టీడీపీ నేతలు చేసే కుట్రలు, కుతంత్రాలు, మాయమాటలు, మోసాలను నమ్మవద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఆదివారం మండల కేంద్రంలో మంత్రి పర్యటించారు. ఎంపీపీ చంద్రశేఖర్ ఇంటికి వెళ్లి అనారోగ్యంతో బాధపడుతున్న ఎంపీపీని పరామర్శించారు. అనంతరం బూత్ కమిటీ సభ్యులతో మాట్లాడారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాదయాత్ర సమయంలో ఇచ్చిన నవరత్నాలు పేద ప్రజల జీవితాల్లో సంక్షేమ కాంతులు నింపాయన్నారు. ప్రతి పేదవాడు ఏ రాజకీయపార్టీలో ఉన్నా వారికి సంక్షేమ పథకాలు అందేవిధంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చర్యలు తీసుకుందని పేర్కొన్నారు. ఎలాంటి రాజకీయ జోక్యం లేకుండా వలంటీర్ల చేత అర్హులైన వారికి సంక్షేమ పథకాలు అందించిన ఏకైక ప్రభుత్వం వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వమని కొనియాడారు. ప్రతి ఇంటిలోనూ రెండు, మూడు సంక్షేమ పథకాల ద్వారా పేద ప్రజలకు లబ్ధి చేకూరిందన్నారు. చంద్రబాబు, టీడీపీ శ్రేణులు చేస్తున్న అసత్య ప్రచారాలను తిప్పికొట్టాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈనెల 25న తాను నామినేషన్ వేస్తున్నట్లు వివరించారు. నామినేషన్ కార్యక్రమానికి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలిరావాలన్నారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ రూప, ఎంపీటీసీ రత్నమ్మ, నాయకులు అక్కులప్పయాదవ్, బి.నారాయణరెడ్డి, మారుతీరెడ్డి, ధనుంజయ్, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ తిమ్మయ్య, సి.నారాయణరెడ్డి, కోఆప్షన్ షఫీవుల్లా, నరసింహులు, ఎన్ నారాయణరెడ్డి, వినయ్‌కుమార్‌రెడ్డి, నరేంద్రరెడ్డి, వజీర్‌బాషా, లక్ష్మీనారాయణరెడ్డి, రాజారెడ్డి, రాజ్‌గోపాల్‌రెడ్డి, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

బీఫారం అందుకున్న మంత్రి

పెనుకొండ: రాష్ట్ర స్త్రీ,శిశు సంక్షేమశాఖామంత్రి ఉషశ్రీచరణ్ ఆదివారం పార్టీ బీఫారం అందుకున్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఆదేశాల మేరకు వైఎస్సార్‌సీపీ రాష్ట్ర నాయకులు పృథ్వీరెడ్డి ఆదివారం మంత్రి కార్యాలయానికి చేరుకొని ఆమెకు బీఫారం అందజేశారు. అత్యధిక మెజార్టీతో విజయం సాధించాలని ఆకాంక్షించారు.

వైఎస్సార్‌సీపీలో చేరిక

సోమందేపల్లి: మండలంలోని కేతగాని చెరువు గ్రామంలో టీడీపీ నాయకుడు వెంకటప్ప ఆదివారం వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఉషాశ్రీచరణ్ సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. కార్యక్రమంలో సర్పంచ్ రామాంజినేయులు, నాయకులు ముత్యాలు, రామాంజినప్ప తదితరులు పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనం అపహరణ

లేపాక్షి: పర్యాటక కేంద్రమైన లేపాక్షి దేవాలయం ముందు ఆదివారం మధ్యాహ్నం ఓ ద్విచక్ర వాహనం అపహరణకు గురైంది. బెంగళూరుకు చెందిన ఓ పర్యాటకుడు ఆదివారం దేవాలయానికి వచ్చారు. ద్విచక్ర వాహనాన్ని ఆలయం ముందు భాగంలో ఉంచగా దొంగతనానికి గురైనట్లు బాధితుడు తెలిపారు. ఈ ఘటనపై పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు కూడా చేశారు. ఇదిలా ఉండగా ఆలయంలో పనిచేస్తున్న ఉద్యోగి ద్విచక్ర వాహనాన్ని కూడా దొంగలు అపహరించుకెళ్లేందుకు విశ్వప్రయత్నాలు చేసినా ఫలించలేదని తెలిసింది. గతంలోనూ రెండు ద్విచక్ర వాహనాలు చోరీకి గురయ్యాయని స్థానికులు చెబుతున్నారు. పార్కింగ్ ఏరియాతో పాటు దేవాలయం ప్రాంగణంలో ఎలాంటి నిఘా నేత్రాలు లేక పోవడంతో తరచూ దొంగతనాలు జరుగుతున్నాయంటున్నారు. సుదర ప్రాంతాల నుంచి వచ్చే యాత్రికుల రక్షణ నిమిత్తం సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని పర్యాటకులు విజ్ఞప్తి చేస్తున్నారు.

జేసీబీ సీజ్

సోమందేపల్లి: మండలంలోని నల్లగొండ్రాయనపల్లి గ్రామ సమీపంలోని ప్రభుత్వ భూమిలో కొందరు శనివారం రాత్రి అక్రమంగా పనులు చేస్తుండటంతో జేసీబీని సీజ్ చేసినట్లు తహసీల్దార్ అంజనాదేవి తెలిపారు. జేసీబీని పోలీసులకు అప్పగించామన్నారు.

ప్రతి అడుగూ ప్రజా సేవ కోసమే



కల్లుమర్రిలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి ఈరలక్కప్ప



వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు నవీన్‌నిశ్చల్ చేతుల మీదుగా బీఫారం అందుకుంటున్న ఎమ్మెల్యే అభ్యర్థి ఈరలక్కప్ప

– ఎమ్మెల్యే అభ్యర్థి ఈరలక్కప్ప

మడకశిరరూరల్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పాలనలో తాను వేసే ప్రతి అడుగూ ప్రజా సేవ కోసమే అని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఈరలక్కప్ప అన్నారు. మడకశిర ప్రాంతాన్ని మరింతగా అభివృద్ధి చేసే అవకాశం తనకు కల్పించాలని ఓటర్లను కోరారు. సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీకి ఓటు వేస్తే అభివృద్ధి, సంక్షేమానికి ఓటు వేసినట్లే. ఒకవేళ టీడీపీకి వేస్తే అవినీతి, అక్రమాలు, భూ దందాకు మద్దతు తెలిపినట్లు అవుతుందన్నారు. ఆదివారం కల్లుమర్రిలో ఎమ్మెల్యే అభ్యర్థి ఈరలక్కప్ప ప్రజాప్రతినిధులు, నాయకులతో కలిసి ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈరలక్కప్ప మాట్లాడుతూ ప్రతి ఇంటికి పార్టీలకు అతీతంగా సంక్షేమ ఫలాలు అందాలంటే మరోసారి వైఎస్ జగన్‌ను ఆశీర్వదించి సీఎంగా చేసుకోవాలని కోరారు. బూటకపు హామీలు ఇస్తున్న ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబు ప్రజలను మభ్యపెట్టి ఓట్లు వేయించుకోవాలని చూస్తున్నారన్నారు. బూటకపు మాటలను నమ్మి మరోమారు మోసపావద్దన్నారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే అభ్యర్థిగా తనను, ఎంపీ అభ్యర్థిగా శాంతమ్మను భారీ మెజర్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో రాష్ట్ర కుంచిటి వక్కలిగ కార్పొరేషన్ చైర్‌పర్సన్ నళిని, రాష్ట్ర కార్యదర్శి వైసీ గోవర్ధన్‌రెడ్డి, రాష్ట్ర సంయుక్త కార్యదర్శులు వైఎస్ రవిశేఖర్‌రెడ్డి, రంగేగౌడ్, జిల్లా ప్రధాన, సంయుక్త కార్యదర్శులు జీబీ శివకుమార్, కల్లుమర్రి శ్రీరాములు, ఎంపీపీ కవిత, వైస్ ఎంపీపీ శ్రీరామరెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు సరోజమ్మ, జేసీఎస్ కన్వీనర్లు నాగేంద్రయాదవ్, తిమ్మప్ప, విక్రమ్, రొళ్ల మాజీ మండల కన్వీనర్ తిమ్మప్ప, రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి హనుమంతరాయప్ప తదితరులు పాల్గొన్నారు.

సైనికుల్లా పని చేయండి

సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థి ఈరలక్కప్ప, శాంతమ్మ గెలుపునకు ప్రతి కార్యకర్త సైనికుల్లా పని చేయాలని రాష్ట్ర కార్యదర్శి వైసీ గోవర్ధన్‌రెడ్డి, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి వైఎస్ రవిశేఖర్‌రెడ్డి కోరారు. ఆదివారం మండలంలోని హరేసముద్రం, వైబీహళ్ళి, గోవిందాపురం, జీవీపాళ్యం, గుండుమల, కదిరేపల్లి, మెళవాయి పంచాయతీ కేంద్రాల్లో వైఎస్సార్‌సీపీ గెలుపు, ఎమ్మెల్యే అభ్యర్థి ఈరలక్కప్ప నామినేషన్ కార్యక్రమంపై సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించి చర్చించారు.

వైఎస్సార్‌సీపీ అభ్యర్థుల విజయానికి కృషి

రొళ్ల: వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు ఈరలక్కప్ప, శాంతమ్మ విజయానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు కృషి చేయాలని అసెంబ్లీ ఎన్నికల ఇన్‌చార్జ్ అనంతరాజు పేర్కొన్నారు. ఆదివారం సాయంత్రం పట్టణంలోని రత్నగిరి ప్రధాన రోడ్డులో గల వైఎస్సార్‌సీపీ పార్టీ కార్యాలయంలో పార్టీ మండల కన్వీనర్ నరసింహారెడ్డి, తాలూకా జేసీఎస్ బూత్ ఇన్‌చార్జ్ నాగేంద్ర తదితరులతో కలిసి పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశమయ్యారు. ఈ నెల 23న ఎమ్మెల్యే అభ్యర్థి ఈరలక్కప్ప నామినేషన్ విజయవంతంపై చర్చించారు.

ఈరలక్కప్ప నామినేషన్‌కు తరలిరండి

అమరాపురం: వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఈరలక్కప్ప నామినేషన్ కార్యక్రమం ఈనెల 23న ఉంటుందని, మండలం నుంచి అధిక సంఖ్యలో పార్టీ శ్రేణులు తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రాష్ట్ర వైఎస్సార్‌సీపీ సంయుక్త కార్యదర్శి వాగేష్, బీసీవిభాగం ఉపాధ్యక్షుడు హలుకూరు కాంతరాజులు పేర్కొన్నారు. ఆదివారం మండల కన్వీనర్ త్రిలోక్‌నాథ్, జెడ్పీటీసీ సభ్యురాలు, స్వారక్క, ఎంపీపీ ఈరన్నల ఆధ్వర్యంలో ఆలదపల్లి, బసవనపల్లి, కె.శివరం, హేమావతి, నిద్రగట్ట, మద్దనకుంట తదితర గ్రామ పంచాయతీ కేంద్రాల్లో వైఎస్సార్‌సీపీ నాయకులు కార్యకర్తలతో వారు సమావేశమయ్యారు.

బీఫారం అందుకున్న ఈరలక్కప్ప

మడకశిర: వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఈరలక్కప్ప ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు నవీన్‌నిశ్చల్ చేతుల మీదుగా ఆదివారం సాయంత్రం బీఫారం అందుకున్నారు. హిందూపురం వైఎస్సార్‌సీపీ పార్టీ కార్యాలయంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు నవీన్‌నిశ్చల్ చేతుల మీదుగా బీఫారం అందుకున్నారు. ఈ సందర్భంగా నవీన్‌నిశ్చల్ మాట్లాడుతూ మడకశిర నియోజకవర్గంలో పార్టీ నాయకులు సమన్వయంతో అందర్నీ కలుపుకుని వైఎస్సార్‌సీపీ జెండాను ఎగురవేయాలన్నారు.

వైఎస్సార్‌సీపీలో చేరిక



టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలోకి చేరిన వారితో రాష్ట్ర కార్యదర్శి వైసీ గోవర్ధన్‌రెడ్డి

మడకశిరరూరల్: మండల పరిధిలోని చందకచర్ల తండా గ్రామం నుంచి టీడీపీ వార్డు మెంబర్ బాలునాయక్‌తో పాటు నాగరాజు, మౌలాలీ, బాలాజీ, సమరతో పాటు 15 కుటుంబాలు టీడీపీని వీడి రాష్ట్ర కార్యదర్శి వైసీ గోవర్ధన్‌రెడ్డి సమక్షంలో ఆదివారం రాత్రి వైఎస్సార్‌సీపీలోకి చేరారు. వీరికి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. అలాగే హరేసముద్రం గ్రామంలో టీడీపీ, కాంగ్రెస్ పార్టీలను వీడి ఈరన్న, నరసయ్య వారి అనుచరులతో పలువురు వైఎస్సార్‌సీపీలోకి చేరారు.

గుడిబండలో...

గుడిబండ: మండల పరిధిలోని ఎస్ రాయాపురం గ్రామానికి చెందిన సుబ్బన్న, చిక్కన్న, ఈరకేతప్ప దాదాపు పది కుటుంబాలు ఆదివారం వైఎస్సార్‌సీపీలో చేరారు. పార్టీ మండల కన్వీనర్ డీఎల్ యంజారేగౌడ్ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. సర్పంచులు జీబీ కరుణాకర్, జేసీఎస్ కన్వీనర్ శివకుమార్, రాయుడు, రాష్ట్ర ఎస్టీ సెల్ జాయింట్ సెక్రటరీ గిరి, నాయకులు, గుడ్డదహళ్లి నాగరాజు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ సారథికి పట్టం కట్టండి



ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అభ్యర్థి దీపిక, చిత్రంలో ఎంపీ అభ్యర్థి శాంతమ్మ

- ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు దీపిక, శాంతమ్మ

చిలమత్తూరు: సంక్షేమ సారథి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ఎన్నికల్లో మరోసారి పట్టం కట్టాలని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి టీఎన్ దీపిక, ఎంపీ అభ్యర్థి బోయశాంతమ్మ ప్రజలకు పిలుపునిచ్చారు. ఆదివారం ఉదయం మండలంలోని సోమఘట్ట పంచాయితీలోని గ్రామాలలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అనంతరం సాయంత్రం ఎమ్మెల్యే అభ్యర్థి దీపిక కొడికొండ పంచాయతీలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. దీపిక మాట్లాడుతూ సీఎం జగన్ మోహన్‌రెడ్డి ఎంత సంక్షేమం చేశారో ప్రజలకు తెలుసునని, చంద్రబాబు, ఆయన తనయుడు లోకేష్, పవన్ కల్యాణ్ పనిగట్టుకొని మానవత్వం మరచి అధికారం కోసం నీచాతినీచమైన పనులు చేస్తున్నారని మండిపడ్డారు. ఎవరెన్ని కుట్రలు చేసినా ప్రజల మనసుల్లో సీఎం జగన్ ఉన్నారని, వచ్చేది వైఎస్సార్సీపీ ప్రభుత్వమే అని స్పష్టం చేశారు. ఎమ్మెల్యే బాలకృష్ణ స్థానికంగా ఉండే వ్యక్తి కాదన్నారు. ప్రజలు ఇప్పటికైనా గమనించి స్థానికంగా ఉండి మీ సమస్యలను పరిష్కరించే తనను ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకురాలు మధుమతిరెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ ఇంద్రజ, ఎంపీపీ పురుషోత్తమరెడ్డి, మండల కన్వీనర్ రాజారెడ్డి, ఎంపీటీసీ జగన్‌మోహన్‌రెడ్డి, సర్పంచ్‌లు రత్నమ్మ, లక్ష్మీదేవమ్మ, నాయకులు అన్సర్ అహ్మద్, సుందరరాజు, సీనియర్ నాయకులు రామకృష్ణారెడ్డి, మాజీ మండల కన్వీనర్‌లు సదాశివరెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, మద్దిపి లక్ష్మినారాయణ, శివప్రసాద్‌రెడ్డి, శంకర్‌రెడ్డి, షాకీర్, హరి, కులశేఖర్‌రెడ్డి, నయిముల్లా, విష్ణు, నవీన్,రవీంద్రరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

హిందూపురం: పురం ప్రజలు మార్పు కోరుకుంటున్నారని ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు బోయ శాంతమ్మ, టీఎన్ దీపిక అన్నారు. పట్టణంలోని సూరప్పకట్ట ఏరియాలో వారు ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 40 ఏళ్లుగా టీడీపీ వాళ్లే ఎమ్మెల్యేలుగా ఉన్నా నియోజకవర్గంలో ఏమి అభివృద్ధి చేశారో చెప్పాలని ఎమ్మెల్యే బాలకృష్ణను ప్రశ్నించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ ఇంద్రజ, వైఎస్సార్సీపీ నాయకులు ప్రశాంత్‌గౌడ్, జ్యోతి, అనిల్,అర్జున్, దినేష్ తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలో చేరిక

చిలమత్తూరు: మండలంలోని కొడికొండకు చెందిన టీడీపీ నాయకులు మన్సూర్, ఆరిఫ్, ఆసిఫ్ తదితరులు ఎమ్మెల్యే అభ్యర్థి దీపిక ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.



తెలుగుదేశం పార్టీని వీడి వైఎస్సార్‌సీపీలో చేరిన వారితో ఎమ్మెల్యే అభ్యర్థి దీపిక



దీపిక తరపున బీఫారాన్ని ఆమె భర్త వేణురెడ్డికి అందిస్తున్న పార్టీ జిల్లా అధ్యక్షుడు బి.నవీన్‌నిశ్చల్

నామినేషన్ విజయవంతం చేయండి



కొడిగెనహళ్ల పంచాయతీ బిందూనగర్‌లో వైఎస్సార్‌సీపీలో చేరిన వారితో చరణ్‌రెడ్డి

పరిగి: మంత్రి, వైఎస్సార్‌సీపీ అభ్యర్థి ఉషశ్రీచరణ్ నామినేషన్ కార్యక్రమం ఈనెల 25 నిర్వహిస్తున్న నేపథ్యంలో పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని మంత్రి ఉషశ్రీచరణ్ భర్త చరణ్‌రెడ్డి పిలుపునిచ్చారు. మండలంలోని అన్ని పంచాయతీ గ్రామాల్లో ఆదివారం ఆయన విస్తృతంగా పర్యటించారు. బీచిగానిపల్లి పంచాయతీలో ప్రారంభమైన ఆత్మీయ పలకరింపు కార్యక్రమాన్ని దాదాపు అన్ని పంచాయతీ గ్రామాలలో నిర్వహించారు.

వైఎస్సార్‌సీపీలో చేరిక

మండలంలో మంత్రి ఉషశ్రీ భర్త చరణ్‌రెడ్డి సమక్షంలో పలు గ్రామాల్లో భారీగా చేరికలు జరిగాయి. ప్రధానంగా టీడీపీ పార్టీతో పాటూ కాంగ్రెస్, జనసేన, బీజేపీ పార్టీల నుంచి చరణ్‌రెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. ప్రతి ఒక్కరికీ పార్టీ కండువా వేసి సాదరంగా ఆహ్వానించారు.

26న సీట్ల భర్తీకి కౌన్సెలింగ్

హిందూపురం టౌన్: మండల పరిధిలోని మలుగూరు అంబేడ్కర్ గురుకుల పాఠశాలలో ఐదో తరగతి ప్రవేశాల్లో మిగిలిపోయిన సీట్లను పెద్దపప్పూరు మండలంలోని గురుకుల పాఠశాలలో ఈ నెల 26న మెరిట్ విద్యార్థులకు కౌన్సెలింగ్ నిర్వహించనున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ సుజాత పేర్కొన్నారు. మొత్తం 80 సీట్లు ఉండగా వివిధ కారణాలతో 15 మంది పాఠశాలలో చేరలేదన్నారు. అందుకే 26న కౌన్సెలింగ్ ఏర్పాటు చేశామన్నారు. వరాలకు సెల్ 9441144630ను సంప్రదించాలన్నారు.

ఉచిత వైద్య శిబిరానికి స్పందన

హిందూపురం టౌన్: రిటైర్డ్ ఎస్పీ ఇలియాజ్ సేట్ జ్ఞాపకార్థం పట్టణంలోని నింకంపల్లి రోడ్డులోని జామియా మసీదులో ఆదివారం ఉచిత గుండె వైద్య చికిత్సా శిబిరం నిర్వహించారు. ముతవల్లీ అంజాద్ ఆధ్వర్యంలో బెంగళూరుకు చెందిన సప్తగిరి ఆస్పత్రి వైద్యులు రోగులకు వైద్య పరీక్షలను నిర్వహించారు. ఈ సందర్భంగా బీపీ, ఈసీజీ, ఎకో స్కానింగ్ పరీక్షలు చేశారు. దాదాపు 50 మంది రోగులను శస్త్ర చికిత్సలకు ఎంపిక చేశారు. కార్యక్రమంలో ఉమర్‌ఫారూక్‌ఖాన్, బెంగళూరు హుదా కళాశాల ప్రిన్సిపాల్ మునీర్ అహ్మద్, జేఈ వెంకటస్వామి, అబ్దుల్ రకీబ్, అబ్దుల్ సలాం, కౌన్సిలర్ ముస్తాక్ తదితరులు పాల్గొన్నారు.

పెనుకొండలో ఇంటింటి ప్రచారం

పెనుకొండ: వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఉషశ్రీచరణ్ గెలుపునకు కౌన్సిలర్లు జోరుగా ప్రచారం చేస్తున్నారు. ఆదివారం 16వ వార్డులో కౌన్సిలర్ సుధాకరరెడ్డి నేతృత్వంలో ముమ్మరంగా ప్రచారం చేశారు. సంక్షేమాభివృద్ధిని వివరిస్తూ ఫ్యాన్ గుర్తుకే ఓటేయాలని విజ్ఞప్తి చేశారు. సద్దాం, నేమతుల్లా, కొండలరాయుడు, అయాజ్, కిరణ్, మహేష్‌రెడ్డి, మున్నీర్, ప్రభాకరరెడ్డి, ఖాజాపీర్, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీతోనే వడ్డెర కులస్తులకు న్యాయం



మాట్లాడుతున్న వడ్డెర సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు అంజినప్ప

గోరంట్ల: వడ్డెర కులస్తులకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాజకీయ ప్రాధాన్యత కల్పించింది. కొంతమంది వడ్డెర నాయకులు తెలుగు దేశం పార్టీతో కుమ్మక్కై వడ్డెర కులాన్ని ఆ పార్టీకి తాకట్టు పెట్టే ప్రయత్నం చేస్తున్నారు. ఈ జిమ్మిక్కులను వడ్డెర కులస్తులు నమ్మొద్దు' అని వడ్డెర సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు గోరంట్ల అంజినప్ప పేర్కొన్నారు. ఆదివారం ఆయన మండల వడ్డెర కులస్తులతో కలసి స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. టీడీపీ వడ్డెర కులస్తులను ఓటు బ్యాంకు రాజకీయలకు ఉపయోగించుకోవడం తప్ప రాజకీయంగా ఏనాడు ప్రాధాన్యత కల్పించలేదన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జగన్‌మోహన్‌రెడ్డి రెండు ఎమ్మెల్యే స్థానాలు, రెండు ఎమ్మెల్సీలు, నాలుగు మున్సిపల్ చైర్మన్ పదవులతో పాటు కదిరి లక్ష్మీనరసింహస్వామి దేవాలయ కమిటీ చైర్మన్ పదవిని సైతం వడ్డెర కులస్తులకు ఇచ్చి రాజకీయ ప్రాధాన్యతను కల్పించారన్నారు. కొందరు గోరంట్ల మండలానికి సంబంధం లేని కొందరు టీడీపీ నాయకులతో ప్యాకేజీ తీసుకొని సోమవారం గోరంట్లలో వడ్డెర ఆత్మీయ సమావేశం నిర్వహిస్తున్నారని, ఆ సమావేశాన్నిను అడ్డుకుంటామని హెచ్చరించారు. వడ్డెర్లు వైఎస్సార్‌సీపీ వెంటనే నడుస్తారని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సోముశేఖర, రామకృష్ణ, నాగరాజు, శ్రీనివాసులు, దామోదర తదితరులు పాల్గొన్నారు.

శుభకార్యం

గుడిబండ: మండల పరిధిలోని ఫళారం గ్రామంలో ఆదివారం వైఎస్సార్ సీపీ నాయకుడు తిప్పేస్వామి కుమారుడు పవన్‌కుమార్ వివాహ కార్యక్రమం జరిగింది. ఎమ్మెల్యే అభ్యర్థి ఈరలక్కప్ప నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆయన వెంట సర్పంచ్ కరుణాకర్, రంగస్వామి, నాయకులు నవీన్, రవి తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా జలధి ఉత్సవం



జలధి ఉత్సవంలో భాగంగా పూజలు చేస్తున్న దృశ్యం

అగళి: మండల పరిధిలోని కోడిపల్లిలో వెలసిన ఆంజనేయస్వామికి ఆదివారం భక్తిశ్రద్ధలతో జలధి జ్యోతుల ఉత్సవం నిర్వహించారు. తొలిత ఆంజనేయస్వామి ఉత్సవ విగ్రహాన్ని ఊరేగింపుగా చెరువు వద్దకు తీసుకువెళ్లి అక్కడ జలధి ఉత్సవం నిర్వహించారు. తర్వాత మహిళలు భక్తిశ్రద్ధలతో స్వామివారికి జ్యోతులు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.